17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 22 మే 2024 | పేజీలు 10


విశేష అలంకరణతో భక్తులకు దర్శనమిస్తున్న తాతయ్య గుంట గంగమ్మ తల్లి

## భక్తులతో పోటెత్తిన గంగమ్మ ఆలయం

- భక్తి పారవశంతో గంగమ్మకు పొంగళ్ల
- నివేదన గంగజాతర వేషాలతో పులకించిన తిరునగరి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతర తిరుపతిలో అంగ రంగవైభవంగా జరిగింది. ఈనెల 14వ తేదీ కార చాటింపుతో మొదలైన గంగజాతర వారం రోజుల పాటు అత్యంత కోలాహలంగా సాగింది. మునుపెన్నడు.. లేని విధంగా కనీవిని ఎరుగని రీతిలో రోజువారీ విభిన్న వేషాలతో భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. తిరుమల వెంకన్న చెల్లెలుగా భక్తకోటి కొంగుబంగారమై విరాజిల్లుతున్న శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఏడు రోజుల జానపద వేషాల జాతరను ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తిరుపతి గ్రామదేవత గంగమ్మ ఆలయ విశిష్టత, జాతర వైభవాన్ని మరింత వ్యాప్తి చేసేందుకు కంకణ బద్దులయ్యారు. జాతర ఆరంభంతో గంగమ్మ జాతర మహోత్సవాల్లో ప్రజలందరూ భాగస్వాములై వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుందామని పిలుపు నివ్వడంతో అమ్మవారి జాతర మరింత ఊపందుకుంది. అత్యంత పాశస్తితో కూడిన తిరుపతి గంగమ్మ తల్లి జాతర పూర్వవైభవం ఉట్టేపడేలా జానదప కళా ప్రదర్శనలతో హోరెతించేలా ఎమ్మెల్యే భూమన కుటుంబం అమ్మవారికి సాంప్రదాయ బద్దంగా సారెను

మిగతా 2లో

## వైద్యం పేరుతో... బడా వ్యాపారం..!



- వి.కోట మండలంలో అరకొర అనుమతులతో విచ్చలవిడిగా కొనసాగుతున్న ప్రైవేటు వైద్యశాలలు
- దర్జాగా ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ వైద్యశాలల యాజమాన్యం
- ఒకటికి రెండింతల అదనపు బిల్లులు వేసి ప్రజలను నిలువ దోపిడీ చేస్తున్న ప్రైవేట్ వైద్యులు
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న డీఎంహెచ్ఓ !
- ఆసుపత్రి నిర్వాహకుల కన్నసల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు
- జిల్లా వైద్యశాఖపై ప్రజల అనేక ఆరోపణలు!

**అమరావతి, మేజర్‌న్యూస్:** వి.కోట మండల కేంద్రంలో ప్రైవేట్ వైద్యశాలలు రోజురోజుకు పుట్టుగొడుగుళ్లా పుట్టుకొస్తున్నాయి. అరకురా అనుమతులు, అరకొర వసతులతో నిర్వాహకులు ఆస్పత్రులను కొనసాగిస్తున్నారు. దీంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా ముందుకు సాగుతూ ఉంది.వి.కోట మండలంలో పలు నూతన ఆసుపత్రులు వెలవడం అర్షదగ్గ విషయమే... కానీ ఆ ఆసుపత్రి నిర్వాహకులు చిన్న జబ్బు కైనా... ఒకటికి రెండింతులు బిల్లలు వేసి ప్రజల నెత్తిన రూ.లక్షల్లో వేస్తున్నారు. వి.కోట పట్టణంలో100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఇంకా ప్రారంభానికి నోచుకోలేకపోవడంతో మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు అత్యవసర చికిత్స కోసం కుప్పం, కోళారు వెళ్తూ ఉంటారు. వి.కోట పట్టణంలోనే ఒకటి రెండు పెద్ద ఆసుపత్రుల్లో అత్యవసర సమయాల్లో చికిత్స కోసం అడ్మిట్ అవుతుంటారు. ఇదే అదనంగా భావించి పట్టణంలోని ఒకటి రెండు ఆసుపత్రులు నిర్వాహకులు ఇష్టానుసారంగా

మిగతా 2



## ఈవీఎంలకు మూడంచెల పటిష్ట భద్రత

- సిసి కెమెరాల వలయంలో స్ట్రాంగ్ రూమ్స్ పర్యవేక్షణ
- 24 గంటలు నిరంతరంగా పోలీసులు కేంద్ర బలగాలతో బందోబస్తు విధులు
- ఎస్పీ విఎన్. మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో ఓటింగ్ నిర్వహించిన అనంతరం ఎస్వి సెట్ నందు భద్రపరిచిన ఇవిఎం. బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ నందు భద్రపరిచారు. మంగళవారం జిల్లా ఎస్పీ విఎన్. మణికంఠ చందోలు నగరంలో కురుస్తున్న వర్షాల కారణంగా స్ట్రాంగ్ రూమ్‌ల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షాల కారణంగా వర్షపు నీరు స్ట్రాంగ్ రూమ్ లోనికి వెళ్ళకుండా జాగ్రతలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం సి.సి.కెమెరాల పనితీరును పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు

మిగతా 2లో

## ఉపాధి పనుల్లో అవినీతి రారాజు!

వారానికి డబ్బు కొట్టు బిల్ పట్టు

వివరాలు 5




పోలీస్ స్టేషన్లో సిసి కెమెరాలు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు

## చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలవాలి

- జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విధులు నిర్వహిస్తున్న పోలీసులు చిత్తశుద్ధితో తమ విధులు నిర్వహిస్తూ భద్రతలను కాపాడి ప్రజలకు అండ గా నిలుస్తూ భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు తెలిపారు. ఇటీవల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన హర్షవర్ధన్ రాజు మంగళవారం తిరుపతి నగర పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లు జిల్లా ఎస్పీ ఆకస్మకంగా తనిఖీలు చేపట్టి ఎస్పీ మాట్లాడారు. జిల్లా ఎస్పీగా విష్ణువర్ధన్ రాజు తనదైన శైలిలో జిల్లా పోలీసు చిత్రాంగానికి అండగా తెలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగానగర పరిధిలోని ఎస్వీయూ పోలీస్ స్టేషన్, అలిపిరి శాంత్రీ భద్రతల కార్యాలయం, ఈస్ట్ పోలీస్ స్టేషన్ తిరుపతి డిఎస్పి కార్యాలయం, జిల్లా సాయుధ దళ ప్రధాన

మిగతా 2లో

# బక్తులతో పోటెత్తిన గంగమ్మ ఆలయం



(మొదటి పేజీ తరువాయి...)

సమర్పించి గంగజాతర వైభవోపేతానికి శ్రీ కారం చుట్టారు. దీంతో వారం రోజుల పాటు శ్రీతాతయ్యగుంట గంగమ్మతల్లికి సంప్రదాయం జోరందుకుంది. రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ అధికారులు. ప్రజాప్రతినిథులు, కార్పొరేటర్లు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి సారె సమర్పించి గంగమ్మతల్లి పట్ల తమ భక్త ప్రవత్తులు చాటుకున్నారు. జాతర చివరి రోజు కావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులతో గంగమ్మ ఆలయం పోటెత్తింది. సోమవారం అర్థరాత్రి అమ్మవారికి మహాశాంతి అభిషేకం తర్వాత అమ్మవారి దర్శనం కోసం భక్తులు తండోప తండాలు తరలివచ్చారు. భక్తి శ్రద్ధలతో పొర్లుండాలతో భక్తులు ఆలయ ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. మొక్కుబడిలో భాగంగా వేపాకు చీరలతో గంగమ్మను దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. జాతర చివరి రోజు కావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు విశేష సంఖ్యలో భక్తులు వివిధ పౌరాణిక, జానపద, స్త్రీ వేషాలు ధరించి తిరునగరిలోని పురవీధుల్లో కేరింతలతో విహరిస్తూ సందడి చేశారు. డప్పుల దరువుల నడుమ చిందులు వేస్తూ గంగమ్మ ఆలయానికి విచ్చేసి మొక్కులు వెల్లించారు. భక్తజనంతో గంగమ్మ ఆలయ దారులు హోరెత్తాయి. దీంతో గంగమ్మ ఆలయం భక్తులతో కిక్కిరిసింది. గంగమ్మ దర్శనంలో భాగంగా ఆలయ అధికారులు, పోలీసులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. పటిష్ట భద్రతా ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులు గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. జాతరను పురస్కరించుకొని గంగమ్మ ఆలయం వద్ద భక్తులు మజ్జిగ, అంబళ్లు పంపిణీ చేశారు.

# వేణుగోపాల్ స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో కార్వేటినగరం చెందిన చారుమతి జ్ఞాపకాతం వారి కుటుంబ సభ్యులు ధనంజయులు వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# 24 నుంచి శ్రీ శనీశ్వర క్షేత్రం తృతీయ వార్షికోత్సవాలు

ఫఫ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మే 24 వైశాక బహుళ పాడ్యమి నుంచి 26వ తేదీ వరకు మండలంలోని రాయలచెరువు పంచాయితీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర ఆలయం తృతీయ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతాయని ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రమణ్య శర్మ తెలియజేశారు. సోమవారం శ్రీ శనీశ్వర స్వామి ఆలయంలో ఆలయం తృతీయ వార్షికోత్సవం కరపత్రాలను భక్తులతో కలిసి ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రమణ్య శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం గోపూజ, ధ్వజారోహణం, శాంతి పూజలు జరుగుతాయని, శనివారం తైలాభిషేకం, పంచామృతాభిషేకం, శాంతి హెూమాలు, శ్రీ అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, చివరి రోజు ఆదివారం విశేష పూజలు శాంతి హెూమాలు, చండీ హెూమం, ద్వజవరోహణం జరుగునని, ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదాన వితరణ కార్యక్రమం, హరికథ, భజనలు, సాంస్కృతిక కార్యక్రమం జరుగునని, భక్తులందరూ విశేష పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

# పొన్నలమ్మకు భక్తులు పొంగళ్ళు సమర్పణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పొన్నలమ్మకు మంగళవారం భక్తులు దర్శించుకొని అమ్మవారికి పొంగళ్ళు సమర్పించారు. తెల్లవారుజామున 5 గంటల నుంచే భక్తులు పొన్నాలమ్మను దర్శించుకుంటూ మొక్కులు తీర్చుకుంటున్నారు, ఈ సందర్భంగా ఏఏం పుత్తూరు ఆలయ కమిటీ చైర్మన్ ఓం ప్రకాష్. సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా తమ గ్రామం నందు నిర్వహించే గంగమ్మ జాతర వేడుకలు ఈ పర్యాయము అనగా రేపు ఉదయం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ పర్యయం అమ్మవారు జ్యోతి గంగమ్మగా భక్తులకు దర్శనం ఇస్తారని, ఈరోజు రాత్రి అమ్మవారు ఊరేగింపుగా బయలుదేరి రేపు ఉదయం 3 గంటలకు తమ గ్రామంఅయిన ఏం పుత్తూరు నందు అమ్మవారు జ్యోతి గంగమ్మగా కొలువై



భక్తులకు దర్శనమిస్తుందని, రేపు రాత్రి 9 గంటలకు అమ్మవారి నిమజ్జన కార్యక్రమం ఉంటుందని, కాబట్టి యావన్మంది భక్తు లు అమ్మవారిని దర్శించు కోవాల్సిందిగా ఆయన భక్తులను కోరారు.

# వైద్యం పేరుతో... బడా వ్యాపారం..!

(మొదటి పేజీ తరువాయి...)

బిల్లులు వేసి ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో ప్రారంభమైన ఆసుపత్రులు నిలువునా దోచుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. తమ ఆస్పత్రిలో అరుణాత మిషన్లతో పాటు అన్ని వసతులు ఉన్నాయంటూ ప్రజలను మభ్యపెట్టి గ్రామాల్లో వారి స్వలాభం కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వల వేస్తున్నారు. వారి మాటలు ప్రజలు నమ్మి చిన్నపాటి జ్వరం, సీజనల్ వ్యాధులు,ఇతర ఇబ్బందుల వల్ల ఆసుపత్రికి వెళ్తే చాలు వారి జోబిలకు చెల్లెలు పడినట్లే,జబ్బు విషయమై ఎవరైనా ఆసుపత్రికి వస్తే కేవలం ఆ జబ్బుకు సంబంధించిన టెస్టులు మాత్రమే రాయాల్సి ఉంటుంది. కానీ ప్రైవేట్ ఆస్పత్రులలో మాత్రం అవసరం లేని టెస్టులు కూడా చేసి వారి నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఎక్కడ చూసినా ఇదే ప్రచారం జరుగుతోంది. సాధారణంగా వీకోట పట్టణంలో పరిసర ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా ఉండటంతో వారికి వైద్యంపై ఎలాంటి అవగాహన లేకపోవడంతో వైద్యశాల నిర్వాహకులు అదే అదనంగా భావించి వారి నుంచి బిల్లులతో నిండా ఉంచుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**ఆసుపత్రుల్లో ప్రాణాలు పోతే నష్టపరహారం!**

వి.కోట లో ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యుల నిర్లక్ష్యానికి పేషెంట్లు ప్రాణాలు కోల్పోతే ఆ ప్రాణానికి వేలం వేస్తున్నారు. ఈ మధ్యకాలంలో వి.కోటలో ఇలాంటి సంఘటనలు చాలానే జరిగాయి.పట్టణంలోని కె.జి.ఎఫ్ రోడ్డులో ఒక పెద్ద ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యానికి అమాయక ప్రజలు ప్రాణాలు పోతుంటాయి.ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకునే సమయంలో కమ్మని,తీయని, లేనిపోని మాటలు అమాయక ప్రజలకు మాయ మాటలు చెప్పి రోగులను అడ్మిట్ చేసుకుంటారు. అడ్మిట్ చేసుకున్న తర్వాత అరోకర వైద్యం చేసి బిల్లలు లక్షల్లో దండుకుంటారు. ఒక వేళా వైద్యం వికటించి రోగి ప్రాణాలు కోల్పోతే ఆసుపత్రి నిర్వహకులు బాధితులతో కాలభేరానికి దిగుతారు.ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు రహస్యంగా ఎంతో కొంత మృతుని కుటుంబ సభ్యులకు ఇచ్చి ఈ విషయాన్ని బయటికి రాకుండా జాగ్రత్త పడతారు. ఇలాంటి సంఘటనలు వి.కోటలో జరగడం సర్వసాధారణం. ఇలా ఎన్నో జరుగుతున్నప్పటికీ ఆసుపత్రి పై జిల్లా వైద్యశాఖ అధికారులు ఎలాంటి చర్యలు పూనుకున్న పాపాన పోలేదు. ఇలా ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం దర్జాగా వైద్యం పేరుతో వ్యాపారం చేసి తమను నిండా ముంచుతున్నారని ప్రజలు ఎన్నోసార్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రైవేట్ వైద్యశాలల్లో సిజేరియన్‌లకే ప్రాధాన్యత..**

రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులకు సాధారణ డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు అవేవీ పట్టించుకోకుండా సిజేరియన్ లే ఎక్కువ చేసి డబ్బులను దండుకుంటున్నారు.వి.కోట ప్రభుత్వ ఆసుపత్రి మినహా మిగతా ప్రవేట్ ఆసుపత్రులలో గర్భిణీలకు ఎక్కువ మొత్తంలో సిజేరియన్లు చేస్తున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. సిజేరియన్లు చేస్తే ఎక్కువ మొత్తంలో బిల్లలు వేసేందుకు వీళ్ళు ఉంటుందని నేపంతో ఈ చర్యలకు పాల్పడుతున్నట్లు ప్రజలు మండిపడుతున్నారు.డబ్బు సంపాదని లక్ష్యంగా ఆసుపత్రుల యాజమాన్యం ఒకటికి రెండింతల బిల్లలు వేసి ప్రజల నడ్డి విరుస్తున్నట్లు తెలుస్తుంది.

**కంటికి కనిపించని డి.ఎం అండ్‌హెచ్ఓ**

వి.కోట మండల కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నప్పటికీ డీఎం అండ్ హెచ్ ఓ పర్యవేక్షణ కనిపించకపోవడం విడ్డూరం.అర కొర అనుమతులతో అడ్డగోలుగా కొనసాగించే ఆసుపత్రులపై జిల్లా అధికారి దృష్టి పెట్టకపోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహకులు కొన్ని ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి వారు వైద్యం చేయాల్సి ఉంటుంది. నమోదు.డ్రగ్స్ వాడడానికి గుర్తింపు,బయో మెడికల్ వేస్టేజ్, ఎం.టి.పి, పిఎం.టి.పి, యాక్టు 1994 చట్టానికి లోబడి. మరెన్నో ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం ఆసుపత్రిని కొనసాగించాల్సి ఉంటుంది. కానీ మండల కేంద్రంలో ఎలాంటి గైడ్ లైన్స్ పాటించకుండా వైద్యం పేరుతో ప్రజల నుండి దోపిడీకి పాల్పడుతున్న ఆసుపత్రులపై జిల్లా వైద్యాధికారుల నిగులేకపోవడం ప్రజలు వారిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి...)

కార్యాలయన్ని ఎస్పీ ఆగస్టుపృతంగా తనిఖీలు చేపట్టారు. పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్ కౌంటర్, సెక్షన్ ఇన్చార్జ్ కౌంటర్, కంప్యూటర్ రూమ్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ రూమ్, చుట్టూ పరిసరాలను పరిశీలించి స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ల, క్రైమ్ చార్ట్‌లను పరిశీలించి, శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు ప్రస్తుతం అవలంబిస్తున్న ప్రణాళికను స్టేషన్ హౌస్ ఆఫీసర్ ద్వారా తెలుసుకొని, లోటుపాట్లను సరి చేస్తూ భవిష్యత్ కార్యాచరణను జిల్లా ఎస్పీ వివరించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి వారి పనితీరును సమీక్షించి విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విధి నిర్వహణలో ఎన్ని ఉతుడులు వచ్చిన వారికి అండగా నిర్వహిస్తూ ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండేలా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు



సిబ్బందికి సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

కులశేఖర్ శాంతిభద్రతలు, శ్రీనివాసరావు సాయుధ దళం, డీఎస్పీలు రవి మనోహరాచారి తిరుపతి, రవీంద్రారెడ్డి ఏఆర్, సిఐలు శ్రీనివాసులు ఎస్బి, మురళీ మోహన్ రావు ఎస్బియు, జయ నాయక్ వెస్ట్, మహేశ్వర రెడ్డి ఈస్ట్, అలిపిరి ఇన్చార్జ్ ఎస్బై రాజశేఖర్, ఆర్ఐలు రమణ, రాజశేఖర్ రెడ్డి, రమణారెడ్డి, పోతు రాజు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ స్టేషన్ల సిబ్బంది, జిల్లా సాయుధ దళ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎంలకు మూడంచెల పటిష్ట భద్రత

(మొదటి పేజీ తరువాయి...)

ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతను కల్పించాలని, పటిష్టమైన భద్రత నడుమ ఈవీఎంలకు రక్షణ కల్పిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఆరిఫుల్లా, ఏ.ఆర్ డి.ఎస్పీ మహబూబ్ బాష, ఆర్.ఐ. నీలకంటేశ్వర రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు



# నెల్లటూరులో వేడుకగా శ్రీ సీతారాములు కళ్యాణం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణానికి సమీపంలో ఉన్న నెల్లటూరులో శ్రీ సీతారాముల సువర్చల సమేత హనుమత్ కళ్యాణ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.సీతా,రామ,హనుమాన్ భక్త, భజన బృందం ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలు,పూజా కార్యక్రమాలు, కోలాటం, భజనలు, ఉత్సవ కార్యక్రమాలు జరిగాయి. మేడిశెట్టి వాసు-శిల్ప, అర్చకులు అశోక్ స్వామి,ఇతర భజన బృందం,గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కళ్యాణ కార్యక్రమంతో పాటు గూడూరుకు చెందిన పిండి మల్లిక శిష్య బృందం సాంప్రదాయ నృత్యాలతో భక్తులను ఎంతగానో అలరించారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కార్వేటినగరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినకర్ ప్రసాద్ ఆధర్యంలో రాష్ట్రీయ సేవ సమతి వృద్ధాశ్రమం దగ్గర వృద్దులకు పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిది గోవర్ధన్ రెడ్డి, మాజీ సేవాదళ్ అధ్యక్షులు .గౌతమ్, సీనియర్ నాయకులు తారాసింగ్ ఇస్కాన్ ఆఫీస్ ఖాన్, ఉమాపతిరెడ్డి, షరీఫ్ రుద్ర, పురుషోత్తంరాజు, రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 23 నుంచిరాయితీపై వేరుశనగ కాయవిత్తనాలు పంపిణీ




**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రైతులకు రాయితీపై టీవీవేరుశనగ విత్తనాలను ఈనెల 23 నుంచి పంపిణీ చేయనున్నట్లు వెదురుకుప్పం మండల వ్యవసాయాధికారి వనిత సోమవారం తెలిపారు. 2024 ఖరీఫ్ వంటకువేరుశనగ కాయ విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు, రైతు పాసు బుక్కు సెల్ ఫోన్ నెంబరు తీసుకుని రావాలని కోరారు. రైతులు రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు అర్హికే సిబ్బంది టోకెన్లను జారీ చేస్తారని, టోకెన్లు తీసుకొని ఆర్.బి.కెల వద్దకు వెళితే సిబ్బంది వేరుశనగకాయ విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 40 శాతం రాయితీతో వేరుశన కాయలను అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. 30 కేజీల బస్తా –6 రకం 1710 రూపాయలు, 30 కేజీల నారాయణరకం బస్తా 1746 రూపాయలకు అందించడం జరుగుతుందని. రైతులు దీనిని గమనించాలని వ్యవసాయ అధికారి కోరారు.

## నాయుడుపేటలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**నాయుడుపేట మేజర్ న్యూస్:** నాయుడుపేట డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణంలో ఈనెల 25వ తేదీ నుంచి పోలేరమ్మ జాతర, జూన్ నెల 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఉన్నదృష్ట సమస్య ఆత్మక ప్రాంతాలలో తీసుకోవలసిన చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీ విన్నమాల మొదలగు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీన పరచుకుని స్థానికులతో కౌంటింగ్ వరకు ప్రశాంతతకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. త్వరలో జరగబోవు నాయుడుపేట పోలేరమ్మ జాతరను మరియు ఎన్నికల కౌంటింగ్ ను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా జరుపుకోవాలని డిఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డిఎస్పి శ్రీనివాసులురెడ్డి తో పాటు నాయుడుపేట సిఐ, ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబులెన్స్ ఢీకొని 11 గొర్రెలు మృతి - మహిళకు తీవ్రగాయాలు



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** అంబులెన్సు ఢీకొన్న ప్రమాదంలో 11 గొర్రెలు మృతి చెంది, ఒక మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం రాత్రి గూడూరు వెంకటగిరి మార్గంలో తిరుపతివారి పల్లె – కోమ్మనేటూరు గ్రామాల నడుమ చోటుచేసుకుంది. బాధితుల నుండి సేకరించిన వివరాల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి సమీపంలోని సంబాయపాలెం మండలం రౌతుగుంట గ్రామానికి చెందిన సురేంద్ర, ఈశ్వరమ్మలు గూడూరు పరిసర ప్రాంతాల్లో గొర్రెలు మేపుకున్నారు. సోమవారం రాత్రి గొర్రెలతోపాటు తమ స్వగ్రామానికి కాలినడకన బయల్దేరారు. మార్గమధ్యంలో వెంకటగిరి రోడ్డులోని తిరుపతిగారి పల్లె దాటిన తర్వాత అదే మార్గంలో వెంకటగిరి వైపు వెళుతున్న అంబులెన్స్ వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో అక్కడికక్కడే 11 గొర్రెలు మృతి చెందాయి. గొర్రెలు మేపుకువెళుతున్న ఈశ్వరమ్మకు కాలు తెగిపోయింది. సురేంద్ర తృటిలో తప్పించుకున్నాడు. ప్రయివేట్ అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడిపినందువల్ల ఈ ప్రమాదం జరిగిందని బాధితుడు సురేంద్ర వాపోయాడు. సుమారు 1.5 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సంఘటనను గూడూరు వైపుకు వస్తున్న నర్సింహరావు అనే విలేకరి గమనించి 108 వాహనానికి, గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ కు సమాచారం అందించారు. నిరుపేద మహిళ లేవలేని స్థితిలో పడి ఉండడం, గొర్రెలన్నీ రోడ్డుపై చెల్లాచెదురుగా మృతి చెంది పడి ఉన్న సంఘటన చూపరులకు సైతం కంటతడి పెట్టించేలా ఉంది. అధికారులు, పాలకులు స్పందించి నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది.

# ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ .ఎస్. బత్తెయ్య నాయుడు తన అనుచరులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులోనే 40 సంవత్సరాలకే ప్రధానమంత్రి బాధ్యతలను స్వీకరించారు. తదుపరి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 400 సీట్లు గెలుచుకున్నారని, ఆయన హయాంలో టెలి కమ్యూనికేషన్ ఎంతగానో డెవలప్ చేశారని ఆ డెవలప్మెంట్ తోనే ఈరోజు టెక్నాలజీ ఎంతగానో అభివృద్ధి చెందిందని, ఆయన ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థను అభివృద్ధి చేశారని, ఆయన హయాంలో అవినీతి లేని పరిపాలన అందించారని. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎంతగానో ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేశారని, ఆయన వేసిన పునాదుల వల్లే గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందాయని. తదుపరి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశాభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని భారత దేశ ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు పీవీ నరసింహారావు హయాంలో అయితే నేమి మన్మోహన్ సింగ్ హయాంలో అయితేనేమి ఆర్థిక సంక్షోభాని అధిగమించి దేశ పురోగతికి ఎంతగానో కృషి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో మతతత్వాలు అయితే నేమి, ఆర్థిక అసమనత అయితే నేమి బడుగు, బలహీన ,దళిత, పేద ,మధ్యతరగతి కుటుంబాలను నిర్వాయణం చేసి 20 కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రూపాయలు దారా దత్తం చేసిన ఘనత ఈ మోదీ గారి దేనని, రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4,000 కిలోమీటర్లు మణిపూర్ నుంచి బస్సు న్యాయాయాత్ర 6000 కిలోమీటర్లు చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్న ఏకైక భారత దేశ రాజకీయ నాయకులలో మొదటి వాడి అని తెలియజేస్తున్నాను. కాబట్టి రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి గెలవాలని ప్రజలంతా ఆశిస్తున్నారని ఆయనని ప్రధానమంత్రిగా చూడాలని ఎంతో ఆశతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23 నుండి రైతు భరోసా కేంద్రాల్లో వేరుశనగ విత్తనాలు పంపిణీ

**గుడుపల్లి, మేజర్ న్యూస్:** మండలం ఖరీఫ్ 2024 గాను విత్తన వేరుశనగ పంపిణీ సబ్సిడి పై అన్ని రైతు భరోసా కేంద్రాలలో బయోమెట్రిక్ విధానంలో రైతులకు ఆధార్, పట్టాదారు పాస్ బుక్, మొబైల్ ఆధారంగా మండలంలో ఇవ్వడం జరుగుతుంది అని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. సాధారణంగా గుడుపల్లి మండలంలో 570 హెక్టార్లలో వేరుశనగ సాగు జరుగుతుంది దీనికి అనుగుణంగా మండలానికి 540 క్వింటాళ్లు



ప్రతిపాదించారని, వేరుశనగ అన్ని రైతు భరోసా కేంద్రాలలో చేరాయి అని తెలిపారు. ఒక బ్యాగు 30 కేజీల విత్తన వేరుసెనగ పూర్తి ధర రూ. 2790 అవుతుందని రైతుకు ఒక బ్యాగు కు 40 శాతము సబ్సిడీ రూ .1140, మొత్తంగా సబ్సిడీ పోను రూ.1710 కు విత్తన వేరుశెనగ 30 కే.జిల బ్యాగు కు రైతు చెల్లించవలసి ఉంటుందన్నారు. కావున ఈ మే నెల 23 వ తేదీ నుండి అన్ని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు విత్తన పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు, అదే విధంగా కచ్చితంగా అవసరం ఉన్న రైతులు మాత్రమే, వేరుశనగకాయలు ఏ సర్వే నెంబర్లు వేస్తారో చెప్పి, ఆ సర్వే నెంబర్లో తర్వాత కచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలి, అవసరం లేకపోయినా కూడా తీసుకునేసి పంట వెయ్యనట్లయితే రైతులకు ప్రభుత్వము అందజేయు పథకాలకు అనర్హులవుతారు, అలాగే జనము,జీలుగ విత్తనాలు కూడా 50% రాయితీతో 10 కేజీల బస్తా ధర 50% రాయితీ పోను రూ.440 రైతు చెల్లించి తీసుకోవచ్చు. కావున దయచేసి ఈ అవకాశాన్ని అవసరమైన రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## జిల్లా క్రీడాభారతి అధ్యక్షులుగా ముని కృష్ణయ్య


జిల్లా క్రీడాభారతి కి ఎన్నికైన నూతన కమిటీ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా క్రీడాభారతి అధ్యక్షులుగా పి మునికృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల ధనుంజయ రెడ్డి తెలిపారు. జిల్లా నలుమూలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా కూచులు, సీనియర్ ప్లేయర్స్, నేషనల్ స్థాయి క్రీడాకారులు కలిసి మంగళవారం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశమయ్యారు. సమావేశం అనంతరం జిల్లా క్రీడాభారతి కమిటీని ఏర్పాటు చేసి తద్వారా క్రీడాభారతి జిల్లా అధ్యక్షులుగా మునికృష్ణయ్యను ఎన్నుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రీడాభారతి అబ్జర్వర్ తెలిపారు. అనంతరం నూతన కమిటీని నియమించారు. కార్యదర్శిగా కృష్ణయ్య, కోశాధికారిగా వై త్రిలోకసుందరి, వైస్ ప్రెసిడెంట్గా పుత్తూరు పిడి బాబు, పెనుమూరు పిడి లక్ష్మి,, పరమాత్మ యే టీచర్, చిత్తూరు పిడి రవీంద్రారెడ్డిలు, జాయింట్ కార్యదర్శిగా రిటైర్డ్ పిడి దాము, రమేష్ పిడి, పల్లాలకు చెందిన రజిని, పచ్చికాపలం కు చెందిన మునిరత్నం, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా హరిబాబు, పార్వతి, ఈశ్వరి, ఇందు, లోకేష్, మధు లు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## నేరాల కట్టడికే కార్డెన్ సెర్చ్

**- అనుమానితులుంటే సమాచారం ఇవ్వండి : గూడూరు డీఎస్పీ**

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తు న్నట్లు గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం తిరుపతి జిల్లా నూతన ఎస్పీ హర్ష వర్ధన్ రాజ్ ఆదేశాలమేరకు పోలీసుబలగాలతో కలిసి ఆయన గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్, ప్రశాంతి నగర్, ఇందిరమ్మ కాలనీ, టిడ్కో నివాస ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కార్డన్ సెర్చ్ లో భాగంగా ఆయా ప్రాంతాలోని ముఖ్యమైన కూడళ్లు, గ్రామ శివారులు,



అనుమానిత వ్యక్తులు, పాత నేరస్తుల ఇళ్ళు, పలు షాపులు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, రికార్డులు లేని వస్తువులు, వాహనాలు గుర్తించేం దుకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానంఉన్నవ్యక్తులను ఆరా తీశారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గూడూరు డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు భద్రత కల్పించడంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. గ్రామం, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు, నేరస్తులు ఆశ్రయం పొందినట్లుతెలిస్తేవెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో ప్రతి వీధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసు కోవాలని స్థానికులకు సూచించారు. ఒక సీసీకెమెరా 100 మంది పోలీసులతో సమాన మన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కేసు నమోదు చేస్తామన్నారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మహిళలు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట సీఐలు రవి కిరణ్, వేణు గోపాలరెడ్డి, ఎస్ఐలు మనోజ్, అంజిరెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పుత్తూరులో తిరుపతి గంగమ్మ జాతర



**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** పుత్తూరు పట్టణంలోని, బజారి వీధిలో వెలసి ఉందు, శ్రీపిడికిలి గంగమ్మ తల్లికి, తిరుపతి గంగమ్మ జాతర పురస్కరించుకొని నేడు మంగళవారం, ఉదయం 6.00 గంటల నుండి భక్తులు అంబలి పోశారు. వివిధ రకమైన పండ్లతో సర్వాంగ సుందరంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ప్రజలు మహిళలు భక్తిశ్రద్దలతో అమ్మవారిని దర్శించుకుని, కర్పూర హారతులు అందించి తమ ముక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఉభయదారుల సహకారంతో ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి

**గంగమ్మకు సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్న ఆరణి శ్రీనివాసులు దంపతులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగర ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గంగమ్మను వేడుకున్నారు. శ్రీ తాతయ్యగుంట గంగ జాతర సందర్భంగా మంగళవారం ఆరణి శ్రీనివాసులు దంపతులు గంగమ్మకు సారెను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపుగా సారెను తీసుకొని ఆలయానికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేసి ఆరణి కుటుంబాన్ని ఆశీర్వదించారు. జాతర రోజు భక్తులతో కలిసి గంగమ్మ తల్లిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన తిరుపతి గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ప్రజల కష్టాలను తీర్చి గంగమ్మను మొక్కిన ప్రతి భక్తులకి ఇబ్బందులు తొలగతాయని నమ్మకంతో ఏళ్లగా జాతర ఆచారం కొనసాగిస్తున్నారని చెప్పారు. ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని గంగమ్మను కోరుకున్నట్లు ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో టిడిపి కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, కంకణాల రజినీకాంత్ నాయుడు, గంగమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ భరణి యాదవ్, జనసేన నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దొడ్డ రెడ్డి శ్రీనివాసరెడ్డి, నెలవాయి మురళీకృష్ణ, గాలి పవన్ చౌదరి, చిన్న పాల్గొన్నారు.

# గంగమ్మను దర్శించుకున్న ప్రముఖులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

తిరుపతి గ్రామదేవత శ్రీతాతయ్య గుంట గంగమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా జాతర చివరి రోజైన మంగళవారం పలువురు ప్రము ఖులు అమ్మవారిని దర్శించుకొని పూజ లు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో రాష్ట్ర అటవీశాఖ, విద్యుత్, భూగర్భగనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకు న్నారు. అలాగే రైల్వే కోడూరు ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులు గంగమ్మతల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.







### శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి

## చిన్న కొట్టాయి ఉత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో స్వామి అమ్మవార్ల ఐదవ రోజు చిన్నకొట్టాయి ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. మొదట ఆలయంలో అలంకార మండపం నుంచి శ్రీజ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఉత్సవ మూర్తులను దేవస్థానంలోని పొగడ చెట్టు కింద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై కొలువు చేసి పలు రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు అభిషేకించి దీప దూప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్. టెంపుల్ సూపరింటెంట్ సి ఎస్ ఓ నాగభూషణం యాదవ్. ఆలయ అధికారులు. సిబ్బంది భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.



## చవట గుంటలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవట గుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం వేద పారాయణం, గణపతి పూజ, గణపతి హెూమం, అభిషేకం కార్యక్రమాలను వేద పండితులచే అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం రాత్రి తిరుమల తిరుపతి ధర్మ ప్రచార పరిషత్ వారిచే హరికథా కాలక్షేపం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్నాయి. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జయంతి ఉత్సవాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ధర్మకర్త మిట్టపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఉపాధి పనుల్లో అవినీతి రారాజు

- వారానికి డబ్బు కొట్టు బిల్ పట్టు
- శిరసనంబేడు ఉపాధి పనుల్లో అవకతవకలు
- ఫీల్డ్ అసిస్టెంట్‌గా సస్పెండ్.. షాడో ఎఫ్‌ఏగా చలామణి
- ప్రైవేట్ ఉద్యోగులకు, భూస్వాములకు జాబ్ కార్డు
- అవినీతి అక్రమాలు చేసి కోట్లు కూడబెట్టిన వైనం
- మామూళ్ల మత్తులో ఉపాధి హామీ మండల అధికారులు
- ఆకస్మిక తనిఖీ చేసిన అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఉపాధి పనుల్లో ఒక అవినీతి రారాజు అవినీతి అక్రమాలు చేసి కోట్లు కూడబెట్టుకొని రాజ్యమేలుతున్నాడు. మండలంలోని 24 పంచాయతీలో ఉన్న క్షేత్ర సహాయకులు ఉపాధి హామీ కూలీల దగ్గర నుండి వారానికి వందల రూపాయల చొప్పున వసూలు చేసుకుంటూ దాచుకుంటున్నారు. మండలంలోని శిరసనం బేడు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులలో ఫీల్డ్ అసిస్టెంట్ చేస్తున్న అవకతవకలపై శిరసనంబేడు పంచా యతీలోని ఉపాధి హామీ కూలీలు అంత కలిసికట్టుగా శు క్రవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఎంపిడిఓ అన్నపూర్ణ రావుకు, ఏపిఓ దయానంద్‌కు ఫిర్యాదు చేశారు, శిరసనంబేడు గ్రామంలో ఐదు వారాలు నుండి ప్రతిరోజు 40 మంది ఉపాధి కూలీలు క్యాపిటల్ ఫండ్ పనులు చేస్తుండగా మూడు వారాలు ఉపాధి డబ్బులు కూలీలు ఖాతాలో జమ కాకపోవడంతో కూలీలంతా పనిచేస్తున్న ప్రదేశం నుండి పెళ్లకూరు ఎంపీడీవో కార్యాలయం చేరుకొని ఎంపీడీవోకి, ఉపాధి హామీ ఏపీఓకి కలిసి ఫిర్యాదు పత్రం అందజేశారు. ఉపాధి హామీ కూలీలు ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులు రికార్డులను పరిశీలించగా గురువారం రోజు 50 మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తే మస్టర్‌లో మాత్రం 322 మంది అని నమోదు చేశారు. శుక్రవారం 45 మంది కూలీలు పని చేయగా 224 మంది మస్టర్‌లో నమోదు చేసి ఉన్నారని, అంతేకాకుండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రైవేటు ఉద్యోగులకు, అనేక వ్యాపారాలు చేసుకుంటూ ఉన్న బడా భూస్వాములకు మస్టర్‌లో నమోదు చేసి ఉన్నారని అధికారులు గుర్తించారు. మండల అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు దగ్గర వసూళ్లకు పాల్పడి పంచాయతీలో చేస్తున్న ఉపాధి హామీల పనులను మండల అధికారులు పరివేక్షించకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి ఇష్టం వచ్చినంత మందిని నమోదు చేసుకుంటూ అవినీతికి పాల్పడుతున్నారు, ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఉన్న లతా నాయుడుపేటలో ఒక ప్రైవేటు హాస్పిటల్ నందు నర్సుగా ఉద్యోగం చేస్తున్నడంతో ఆమె భర్త మల్లీకార్జున్ శిరసనం బేడు గ్రామంలో షాడో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. గత ప్రభుత్వంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మల్లికార్జున్ అవినీతి అక్రమాలకు పాల్పడడంతో జిల్లా ఉన్నత అధికారులు సస్పెండ్ చేసి అప్పటిలో 3 లక్షల 50 వేల రూపాయలు రికవరీ వేశారు. రికవరీ సొమ్మును ప్రభుత్వంకి కట్టకనే మండల అధికారులను బుట్టలో వేసుకొని తన భార్య పేరు పైన ఫీల్డ్ అసిస్టెంట్‌గా నమోదు చేసుకుని, మండలంలో ఉన్న ఉన్నతాధికారులు చొరవతో ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో అవినీతి అక్రమాలకు అడ్డు లేకుండా ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానిక గ్రామస్తులు ఆరోపించారు. పనులు చేసిన కూలీలకు నగదు సకాలంలో చెల్లించకుండా, పనికి పోకుండా వాళ్లు పనులు చేసుకుంటున్నా వారికి చెల్లించారని ఉపాధి హామీ కూలీలు ఆవేదం వ్యక్తం చేస్తూ వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ ను విధులుని తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు ఉపాధి హామీ పనులు చేసే కూలీల కాకుండా వ్యాపారాలు చేసుకుంటున్నవారికి ఉద్యోగాలు చేసుకుంటున్నా వారికి జాబ్ కార్డులు మంజూరు చేసి వాళ్లంతా పనులకు రాకపోయినా వాళ్ల పేర్లకు నగదు జమ చేసి ఫీల్డ్ అసిస్టెంట్ లక్షల రూపాయలు విధులు స్వాహా చేస్తున్నట్లు ఉపాధి హామీ కూలీలు ఆరోపించారు ఫీల్డ్ అసిస్టెంట్‌గా అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఖజానాను స్వాహా చేస్తూ సంపాదించిన అవినీతి డబ్బుతో నాయుడుపేట పట్టణంలో బిల్డింగులు శిరసనంబేడు గ్రామంలో భూములు కొనుగోలు చేసినట్టు గ్రామస్తులు ఆరోపించారు.

ఈ సమస్య పట్ల అనేక వార్తాపత్రికలలో ప్రచురణ కావడంతో ఉన్నత అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ శిరసనంబేడు పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి మస్టర్‌లో నమోదు చేసి ఉన్న కూలీల పేర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో క్షేత్ర సహాయకులు గానీ, ఇతర సిబ్బంది గాని ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన తగు చర్యలు తీసుకుంటామనివారు తెలిపారు. మండలంలోని ఉపాధి హామీ కూలీలు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని, అలా ఎవరైనా అడిగినచో మా దృష్టికి తీసుకొస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదానికి

## ప్రకృతి వ్యవసాయ బెల్లం

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదానికై ప్రకృతి వ్యవసాయంలో పండించిన చెరుకు తో తయారుచేసిన బెల్లాన్ని రైతుల దగ్గర నుండి సేకరించి తిరుమల కి తరలించడం జరిగిందని చిత్తూరు డిపిఎం వాసు అన్నారు. మంగళవారం ఎస్ఆర్.పురం మండలంలోని మంగుంట గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ రైతులు గత నాలుగు సంవత్సరాలుగా వారి సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన చెరుకుతో తయారైన బెల్లాన్ని గత సంవత్సరం నుండి మట్టి నమూనాలు మరియు ఉత్పత్తులు నమూనాలు సేకరించి (ఐటిసిల్యాబ్) ముఖాంతరం పరీక్షలు నిర్వహించారు. రసాయన రహిత ఉత్పత్తులుగా (పి జి ఎస్) ద్వారా గుర్తింపు పొందిన దానిని ఆర్‌వైఎస్ డిపిఎం వాసు మార్కెటింగ్ డియం రమేష్ సహకారంతో రాష్ట్రస్థాయి మార్కెటింగ్ ఎన్ఎఫ్ఏ పర్యవేక్షణలో ఆర్‌బికే సిబ్బంది భరత్ ఆధ్వర్యంలో 10 టన్నుల బెల్లాన్ని మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదానికై తరలించారు.




## పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు. పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 22 నుండి 24వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు జరుగనున్నాయి. భక్తులు ఒక్కొక్కరు రూ.150లు చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం చేపడతారు. అలాగే రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మే 23వ తేదీ ఉదయం 7.45గంటలకు స్వర్ణరథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ మధు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గణేష్ పాల్గొన్నారు.

## గజవాహనంపై గోవిందరాజస్వామి అభయం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన మంగళవారం రాత్రి 7 గంటలకు గోవిందరాజస్వామివారు గజవాహనం పై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హైందవ సనాతన ధర్మంలో రాజసానికి, రణరంగంలో గానీ, రాజదర్బారులో గానీ, ఉత్సవములలో గానీ గజానిదే అగ్రస్థానం. సాక్షాత్తు సిరుల తల్లి లక్ష్మీదేవికి ఇష్టవాహనం అయిన గజవాహనం స్వామివారికి వాహనంగా విశేష సేవలు అందిస్తోంది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఎఫ్ఎ అండ్ సిఏవో బాలాజీ, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## తిరుపతి డీఎస్పీగా రవిమనోహరాచారి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి డిఎస్పీగా రవి మనోహర్ ఆచారిని నియమిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. పోలింగ్ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనలపై పలువురు జిల్లా ఎస్పీలు, కలెక్టర్ తో పాటుగా ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేయడం విధితమే. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ బృందంలో సభ్యుడిగా వ్యవహరించిన ఏసిబి డిఎస్పి రవి మనోహర్ ఆచారిని తిరుపతి డిఎస్పీగా, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా ఎం.వెంకటాద్రి, అలిపిరి, స్పెషల్ బ్రాంచి ఇన్స్పెక్టర్లుగా రామారావు, విశ్వనాథ్ చౌదరిలను ఎన్నికల కమిషన్ నియమించింది.

## వాకర్స్ సభ్యులకు మజ్జిగ పంపిణీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వేసవి ఉపశమనం కోసం వాకర్స్ సభ్యులకు బాబు జగ్జీవన్ రామ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయగిరి రఘు ఆధ్వర్యంలో మంగళవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మజ్జిగ దాత వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ వచ్చేసి వాకర్స్ సభ్యులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేసే మాట్లాడారు. ప్రతి సంవత్సరం వాకర్స్ అసోసియేషన్ ద్వారా వాకర్స్ సభ్యులకు ఉచితంగా పంపిణి



చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది బాబు జగ్జీవన్ రామ్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ద్వారా పార్కులోని సుమారు 300 మంది వాకర్స్ సబ్యులకు మజ్జిగ పంపిణి చేశామన్నారు. అలాగే రాబోయే రోజులలో వాకర్స్ అసోసియేషన్ల ద్వారా వినూత్న కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు రఘు, వేణు రాయల్, దయాకర్, రెడ్డయ్య, మునిబాబు వాకార్స్ పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన రాజేష్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా



రెడ్డిని మర్యాదపూర్వకంగా మంగళవారం సత్యవేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, జెన్ అకాడమీ ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సత్యవేదునియోజకవర్గ సమస్యల గురించి రాజకీయ పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, ముని రెడ్డి, ముని నాయుడు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అనితకి డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యా విభాగం పరిశోధన విద్యార్థిని టీ.ఎస్ అనితకు డాక్టరేట్ ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయం విద్యా విభాగం ఆచార్యులు డాక్టర్ వి.మాధవి మార్గదర్శకత్వంలో "ఏ స్టడీ ఆన్ ఇన్స్ట్రక్షనల్ లీడర్షిప్ ఆఫ్ స్కూల్ హెడ్స్ ఇన్ రిలేషన్ టు దెయిరు లీడర్షిప్ స్టైల్స్ అండ్ అచీవ్మెంట్ మోటివేషన్" అనే అంశంపై ఆమెకు డాక్టర్ లభించిందని వర్సిటీ ఎగ్జామినేషన్ డీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనితకి డాక్టరేట్ లభించడంపై రీసెర్చ్ సూపర్వైజర్ విద్యా విభాగం ఆచార్యులు విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నగర కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో పూల మాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.

యార్లపల్లి గోపి మాట్లాడుతూ.. సాంకేతిక రంగానికి మారుపేరు రాజీవ్ గాంధీ అని, ఈరోజు అనేక లక్షల మంది యువత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఉద్యోగాలు సంపాదించారంటే అది రాజీవ్ గాంధీ యొక్క ముందు చూపేనని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆయనను స్ఫూర్తి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ తిరుపతి అధ్యక్షుడు షేక్ జావేద్, యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ భాను ప్రకాష్, తిరుపతి నగర కాంగ్రెస్ ఉపాధ్య క్షులు నాగరాజు, తిరుపతి నగర కాంగ్రెస్ కార్యకర్తలు చంద్ర, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ దేవత మారీ ముత్తమ్మకు పొంగళ్ళు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉగ్రాణం పల్లి గ్రామ దేవత అయిన మారి ముత్తమ్మకు గంగపండుగ సందర్భంగా మంగళవారం గ్రామ దేవత మారీ ముత్తమ్మకు ప్రత్యేక అర్చనలు అభిషేకలను ఘనంగా నిర్వహించారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక పూల అలంకరణతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉగ్రాణంపల్లె పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల నుండి మహిళలు వైభవంగా అమ్మవారికి నైవేద్యంగా పొంగళ్ళు ఊరేగింపుగా బాణా సంచాలు పేలుస్తూ ఆలయం వద్దకు తీసుకొచ్చారు. ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు తీసుకొచ్చిన పొంగళ్ళు వండి అమ్మవారికి పిండి దీపాలతో నైవేద్యంగా సమర్పించి, తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుణశేఖర్ రెడ్డి, సర్పంచ్ మురళి కుమార్ రెడ్డి, ధనుంజయల్ రెడ్డి, కనకరాజు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, హరి నాథ్ రెడ్డి, జ్యోతిరెడ్డి, రాజేష్‌రెడ్డి, రవి, ప్రవీణ్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అమ్మవారి భక్తులకు మజ్జిగ పంపిణీ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక లీలా మహల్ సర్కిల్ సమీపంలో అఖిలభారత యాదవ మహాసభ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో అమ్మవారి భక్తులకు, స్థానిక ప్రజలకు దాదాపు 2000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. శంకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఏటా గంగ జాతర సందర్భంగా అమ్మవారి భక్తులకు అన్నదానంతో పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా తన వంతు పేదలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నానని తెలియజేశారు. ప్రతి ఒక్కరు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శంకర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్ యువసేన, స్నేహితులు మిత్రులు శ్రేయోభిలాషులు శ్రీకాంత్, శీను, హరి, శివ శర్వన పాల్గొన్నారు.

## చెరువు కట్టను పరిశీలించిన అధికారులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిల్లకూరు గ్రామంలో ఉన్న పెద్ద చెరువును అదే గ్రామానికి చెందిన చాపల వ్యాపారి పెద్ద చెరువు కట్టను యంత్రాలతో తొలగించాడు. తొలకరి జల్లులు కురుస్తున్న సమయంలో చెరువులోకి సాగునీరు చేరితే చెరువు కట్టకు పెను ప్రమాదం పొంచిఉందని గ్రామంలోని రైతులు నీటి పారుదలశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈవిషమై స్పందించిన ఆ శాఖ ఏఈ మహేష్, స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీహరి యంత్రాలతో తొలగించిన చెరువు కట్టను పరశీలించారు. వారు మాట్లాడుతూ నీటీ ఉధృతి ఎక్కువగా ఉన్న చోట చెరువు కట్టను యంత్రాలతో తొలగించడం వల్ల భవిష్యత్‌లో పెనుప్రమాదం పొంచి ఉందని అధికారులు తెలిపారు. ఈ విషయమై నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులకు నివేధించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మన్నారు.



## కులాలకతీతంగా గాండ్ల సేవా సంఘం కార్యక్రమాలు

**గంగవరం, మేజర్‌న్యూస్:** గత ఇరవై సంవత్సరాలుగా చేస్తున్న మాగాండ్ల సంక్షేమ సేవా కార్యక్రమాలు నేడు కులాలకు అతీతంగా మారాయని మాజీ ఎంపిపీ రాజేంద్రన్, మునిసిపల్ కౌన్సిలర్ కోదండ రామయ్య, మాజీ కౌన్సిలర్ మత్యం అశోక్ కుమార్‌లు తెలిపారు. మంగళవారం ప్రసాద వితరణ ప్రదేశం వద్ద విలేకరులతో వీరు మాట్లాడారు. ప్రతి ఏడాది గంగమ్మ విశ్వరూప దర్శనం రోజు గంగమ్మ గుడి వీధిలో మా గాండ్లా సంక్షేమ సేవా సంఘం చేస్తున్న కార్యక్రమాలు ఈ ఏడాది 20 సంవత్సరాలు పూర్తి చేసుకొన్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే రైతులు, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఓ పూట రుచికరమైన అల్పాహారం అందించే లక్ష్యంతో పది మంది కలసి ఈ అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాలు మొదలు పెట్టామన్నారు. నేడు మా కుల సంఘం తరపున జరుగుతున్న అన్ని కార్యక్రమాలకు ఇలా రెండు దశాబ్దాల క్రితం శ్రీకారం చుట్టామన్నారు. తాము చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు చూసి మా సంఘ సభ్యులకు దూర ప్రాంతాల నుంచీ ఇతర కులాల వారు సైతం ధాతలుగా వ్యవహరించడం తమకెంతో ఆనందం కలిగి స్తున్నాయన్నారు.

కాగా మంగళవారం ఉద యం 7గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు స్వీట్ పొంగల్, కారపు పొంగళ్, పులిహొూర, లెమన్ రైస్, బఠాణీ సుండల్, బుడ్డ శెనగలు సుండల్ వంటి ఆహార పదార్థాలు అందించి సుమారు ఐదు వేల మందికి పైగా అన్న దాన, ప్రసాద వితరణ చేశామన్నారు. కార్యక్రమంలో సంక్షేమసంఘం సభ్యులు ఆకుల కృష్ణమూర్తి, ఏడూరు సుబ్రమణ్యం, ఆర్బీసీ మురలీకృష్ణ, ఆకుల కుమార్, ఆకుల గణేష్, మూర్తి, కేశవులు, రాజేష్, ధనకోటి శెట్టి, గురునాథం తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు విసనకర్రలు, మెడిమిక్స్ సబ్బులు వితరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి గంగమ్మ జాతరను పురస్కరించుకొని మెడిమిక్స్ వారిచే మంగళ వారం అమ్మవారి ఆలయం వద్ద భక్తులకు విసనకర్రలు, మెడిక్స్ సోపులు వితరణ చేశారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు సుమారు 6వేలు విసనకర్రలు, 10వేల మెడిమిక్స్ సోపులు ఉచితంగా పంపిణీ చేశారు. అమ్మవారి పట్ల తమ భక్తిని చాటుకున్నారు.



ఈ కార్యక్రమంలో మెడిమిక్స్ సీనియర్ సేల్స్ మేనేజర్ రాజేషూర్య, ఏఎస్వి కేఎంఎస్. నాయుడు, టీఎస్ఐ బాల మయురాన్, డిస్ట్రిబ్యూటర్ నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



సిద్దవరం మాజీ సొసైటీ అధ్యక్షులు సన్నారెడ్డి చెంచు రాఘవరెడ్డి దాతృత్వంతో మంగళ వారం కర్లపూడి గ్రామానికి చెందిన యువతకు రూ.30వేలు విలువచేసే వాలీబాల్, క్రికెట్ కిట్లను అందజేశారు. చెంచు రాఘవరెడ్డి మాట్లాడుతూ యువకులు క్రీడల్లో బాగా రాణించాలన్నారు. మారుమూల ప్రాంతంలో క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. క్రీడల పరంగా యువతకు ఏ ఇబ్బంది వచ్చిన తమ దృష్టికి తీసుకు వస్తే ఆ సమస్యను పరిష్కరిస్తానని చెంచు రాఘవరెడ్డి హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే క్రికెట్ కిట్లు వాలీబాల్ కిట్లు అందజేసి మాకు సహాయ సహకారాలు అందజేసిన సన్నా రెడ్డి చెంచు రాఘవరెడ్డికి కర్లపూడి గ్రామ యువత కృతజ్ఞతలు తెలిపారు.

## ఔషధ మొక్కల విత్తనాలు పంపిణీ

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ జీవ వైవిధ్య మండల దినోత్సవం సందర్భంగా పుత్తూరు ఆయుర్వేద నిలయం వారిచే అశ్వగంధ, మునగ, పాలకూర గింజలు పంపిణీ ఎస్.సుబ్రమణ్యం (విశ్రాంతి టీచర్), యోగమాస్టర్‌చే పంపిణీ కార్యక్రమం జరుగునని పారంపర్య వైద్య మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు , గ్రీన్ క్రాస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మీ ఇంటి పెరటిలో, పొలంలో పూలతోటలో ఈ గింజలను పెంచుకొనుటకు ఉపయోగంగా వుంటాయన్నారు. అశ్వగంధ ఆయుర్వేదంలో రారాజు అని, ఎటువంటి వ్యాధికైనా, అర్థంకాని వ్యాధికి సైతం అశ్వగందాన్ని ఉపయోగిస్తారు.. వ్యాధి నిరోధక శక్తికి అద్భుతంగా పనిచేస్తే దివ్య ఔషదం అశ్వగంధ అని పారంపర్య వైద్య మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, గ్రీన్ క్రాస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ రాజు చెప్పారు. బుధవారం ఉదయం 7 గంటలకు త్రినేత్ర దివ్య దేవాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించబడునన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జమ్మికుంట చెరువుపై విచారణ చేయాలి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట గ్రామ పంచాయతీ,శెట్టిపేట రెవిన్యూ సర్వే నెంబర్ 172లో 25.15 ఎకరాల జమ్మికుంటను ఆక్రమించారని సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి రాష్ట్రప్రధాన కార్యదర్శి నేడు చౌడేపల్లిలో గల గ్రామీణ వ్యవసాయ పునర్నిర్మాణ అభివృద్ధి సంస్థలో సమాచార హక్కు చట్టంపై జరిగిన కార్యక్రమం లో మాట్లాడుతూ తమ అధికార బలంతో చౌడేపల్లి మాజీ మండలాధ్యక్షుడు రెడ్డిప్రకాష్ ఆక్రమించుకున్నాడని వివిధ పత్రికల్లో వార్తాకథనాలు వస్తున్నాయి. ఈ ఆక్రమణ పైన ఒక పత్రికా విలేకరి వార్తాకథనాలు రాశాడని అతన్ని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇంత వ్యవహారం జరుగుతున్ననూ రెవిన్యూ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడంతో రెవెన్యూ అధికారులు తమ విధినిర్వహణలో ఎంతమాత్రం చిత్తశుద్ధి ఉందో ఇట్లే తెలిసిపోతుంది. కావున రెవెన్యూ అధికారులు వెంటనే జమ్మికుంటచెరువును సర్వే చేసి, చుట్టూ బౌండరీ ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునిరత్నం డిమాండ్ చేశారు. జమ్మికుంట ఆక్రమణ పైన సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సహాచట్టం ధరఖాస్తులు మా సంఘ సభ్యులు చేస్తామని, అవినీతి పరుల ఆటలు కట్టిస్తామని, నిజాయితీగా వార్తలు రాస్తే జర్నలిస్టును బెదిరిసారా అంటూ మండిపడ్డాడు.చౌడేపల్లి మేజర్ పంచాయతీ పై ఇక అడుగడుగునా సమాచార హక్కు చట్టం 2005ను ఉపయోగిస్తామన్నా. కావున వెంటనే విచారణ, సర్వే చేయకపోతే ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామని ఆయన అన్నారు.

## టీడీపీలోనే బీసీలకు అగ్రతాంబూలం

**రెడ్డివారి గురవారెడ్డి. డా.యం.ఉమేష్ రావు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అగ్రవర్ణ దురహంకార సమాజంలో నలిగి పోతున్న వెనుకబడిన వర్గాలకు అండగా నిలబడి వారిని రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధిలోకి తీసుకురావడానికి గడచిన నలభై సంవత్సరాలుగా నిర్విరామంగా కృషి చేస్తున్న తెలుగుదేశం పార్టీలోనే బిసి లకు అగ్రతాంబూలం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి రెడ్డివారి గురవా రెడ్డి, బిసివిభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఇటీవల నియమితులైన రెడ్డి వారి గురవారెడ్డికి తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు ఆధ్వర్యంలో చిరుసత్కారం చేశారు. ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి పని చేయాల్సిన రాజ్యాంగ వ్యవస్థలు నిస్తేజంగా ఉండి పోతే సమాజానికి ఎటువంటి నష్టం జరుగుతుందో చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడచిన ఐదు సంవత్సరాల కాలంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి సాగించిన ఆటవిక పరిపాలనే చక్కటి ఉదాహరణ అని గురవా రెడ్డి పేర్కొన్నారు. అధికారానికి దూరం కాబోతున్నామన్న నిరాశా నిస్పృహలో వైసిపి శ్రేణులు చేస్తున్న దమనకాండను అడ్డుకోవడంలో పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. పోలీసింగ్‌ను పక్కనపెట్టి జగనిజంను అనుసరిస్తూ వచ్చిన కొందరు పోలీసుల కారణంగా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ పరువు దేశస్థాయిలో నవ్వులపాలయ్యిందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో చేపట్టబోయే అనేక ప్రక్షాళనా కార్యక్రమాలలో మొదటిది పోలీసు శాఖ ప్రక్షాళన కార్యక్రమం అని ఉమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీవిభాగం తిరుపతి పార్లమెంటు ప్రధానకార్యదర్శి షేక్‌జిలానీ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్‌బాషా, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, చిల్లకూరు మణి, మైనార్టీ విభాగం నాయకులు సయ్యద్ చాంద్ బాషా, షేక్ హబీబ్, షేక్ రియాజ్, మొఘల్ అహ్మద్, షేక్ రఫీ, ఇరవై రెండవ వార్డు అధ్యక్షుడు పూల శేఖర్, 18వ వార్డు అధ్యక్షుడు షేక్ నూర్ మొహమ్మద్, రమేష్, వంశీ, శివ పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య లోపం లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ఎంపీపీ మునివేలమ్మ**

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** పారిశుద్ధ్యం లోపం లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీపీ ముని వేలమ్మ పేర్కొన్నారు. మంగళవారం పుత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం ఎంపీపీ ముని వేలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీడీవో ప్రసాదరావు మాట్లాడుతూ ఎన్నికల సమయం లో విద్యుత్ కొరత లేకుండా చూసినందుకు విద్యుత్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గ్రామాల్లో త్రాగునీటి వంటి సమస్యలు ఉన్నట్లయితే వెంటనే మా దృష్టికి తీసుకుని వస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి అనంతరం తడుకు సర్పంచ్ వెంకటేష్ బొబ్బిలి యాదవ్ మాట్లాడుతూ తడుకు దళితవాడలో పైపులు మరమ్మతుకు గురై గ్రామాల్లో నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అధికారులను సమావేశంలో తెలియజేశారు. అదేవిధంగా విద్యుత్ శాఖ సమస్యలపై గోపాలకృష్ణాపురం సర్పంచ్ కోఆప్షన్ నెంబర్ విద్యుత్ లైన్ చాలా కిందకి ఉన్నాయి ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని తెలియజేశారు. అందుకు స్పందించిన విద్యుత్ శాఖ అధికారి మాకు ఇంతవరకు చెప్పడంలేదని వెంటనే రూరల్ అధికారికి ఆదేశించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపిలు మునుస్వామి రెడ్డి, విమలమ్మ, ఆప్షన్ నంబర్లు, ఎంపీటీసీలు సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి

**పుత్తూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నగిరి కాంగ్రెస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి నగరి బస్టాండ్ వద్ద రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలతో పాటు రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నగరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి శ్రీ పెరంబుదూర్ వెళ్లి రాజీవ్ గాంధీ సమాధికి నివాళులర్పించారు. రాకేష్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధానిగా ఈ దేశ భవిష్యత్తుకు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి ఈరోజు ఐటీ రంగంలో భారతదేశం దూసుకుపోతుందంటే అది రాజీవ్‌గాంధీ ఘనత ముఖ్యంగా గ్రామస్వరాజ్య పంచాయతీలకు జవహర్ రోజ్గార్ నిధులను కేటాయించి పంచాయతీలకు గ్రామాల అభివృద్ధికి మూలస్తంభం స్వర్గీయ గౌరవనీయులు రాజీవ్‌గాంధీ అన్నారు.



ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ ఆర్.బాబు పిసిసి సభ్యులు నటరాజ మొదలియార్, సుధాకర్ రాజు, డిసీసీ వైస్ ప్రెసిడెంట్ ఢిల్లీ, డిసీసీ జనరల్ సెక్రెటరీ దేశయ్య, చిరంజీవిరెడ్డి, మున్సిపల్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దేశప్పన్, నగిరి రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ కుమార్, నింద్ర మండల పార్టీ ప్రెసిడెంట్ గిరి, ఎస్సీ నాయకులు రత్నం, అజిత్, మహమ్మద్ నబీ, మహేష్, గుణ, విజయ్, సతీష్, వెంకటేష్, ప్రభాకర్, చిన్ని పాల్గొన్నారు.



## తాతయ్య గుంట గంగమ్మ తల్లిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్: తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లిని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ మంగళవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఫల పుష్పాదులు సమర్పించారు.. ఆలయ పూజారి శాస్త్రోక్తంగా పూజ చేసి అమ్మవారి హారతి, తీర్థ ప్రసాదాలు కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంగమ్మ తల్లిని దర్శించుకుని ఆశీస్సులు పొందడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నానని అన్నారు.కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య ఉన్నారు.

## ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఈనెల 29 నుండి ఆర్ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజను ఘనంగా జరిగింది. మంగళవారం ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి, శుద్ధి తోమాల కొలువు పంచాంగం నిర్వహించి ఉదయం 8 గంటల నుంచి10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఆలయాన్ని, వస్తువులను నీటితో శుద్ధి చేసి సుగంధ ద్రవ్యాలతో ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ పార్థసారథి, సూపరిండెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబు సురేష్, ప్రధాన అర్చకులు గోపాలచార్యులు, దాశరధి భక్తులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### - జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు



సంబంధిత అధికారులతో కలిసి వాగులు వంకలను పరిశీలిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పూతలపట్టు నియోజకవర్గం లోని వావిల్ తోట, తవణంపల్లి వాగులు,వంకలు, నదులను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నదులు వాగులలో వేస్టేజి వేయనీకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలు, విఆర్‌ఓలు, విఆర్‌ఏలపై ఉందన్నారు. భూగర్భ గనులు శాఖ, జిల్లా పంచాయతీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, షబ్, ఎక్సైజ్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, జిల్లా పంచాయతీ శాఖలదికారులతో కలసి పూతలపట్టు, తవణంపల్లి మండలాల పరిధిలో ప్రభుత్వచే గుర్తించిన ఇసుక రీచ్ ని పరిశీలించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో జిల్లాలో ప్రభుత్వచే గుర్తించిన 14 ఇసుక రీచ్‌లను సంబంధిత శాఖల అధికారులతో కలసి పూతలపట్టు, తవణం పల్లి మండలాల పరిధిలోని ఇసుక రీచ్‌లను పరిశీలించామన్నారు. జిల్లాలో ఇసుక రీచ్‌ల కమిటీకి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, వైస్ చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్, భూగర్భ గనుల శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, డిపిఓ, ఆర్‌టిఓ, గ్రౌండ్ వాటర్, సెబ్, ఇరిగేషన్, జిల్లా పంచాయతీ అధికారులు మెంబర్లుగా ఉంటారని తెలిపారు. గతంలో ఇసుక రీచ్‌లకు ఇచ్చిన అనుమతులు గడువు పూర్తి అయ్యిపోయిందని తెలిపారు. వాగులు, వంకలు, నదుల లో వేస్టేజి వేస్తుంటే పంచాయతీ సెక్రటరీలు, విఆర్‌ఓలు, విఆర్‌ఏలు ఏమి చేస్తున్నారని, వేస్టేజి వేయనీకుండా చూడాలని, ప్రభుత్వ ఆస్తులు కాపాడవలసిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలు, విఆర్‌ఓలు, విఆర్‌ఏలపై ఉందని, విఆర్‌ఏలు రోజుకు రెండు సార్లు ఇసుక రీచ్‌లను పరిశీలించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారి పై కేసులు పెట్టాలని చూచించారు. గృహ నిర్మాణాలకు తీసుకెళుతుంటే పరవలేదని, అక్రమంగా ఇసుక తరలిస్తుంటే వారిపై నిఘాపెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని,చుట్టూ ప్రక్కల గ్రామాలలో ఎవ్వరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని టామ్ టామ్ వేయించాలని పంచాయతీ సెక్రటరీని, మండల తహశీల్దార్‌ను ఆదేశించారు. పూతలపట్టు, మండలం పరిధిలోని వావిలతోట పంచాయతీ లోని బహుదా నదిలో ఉన్న రెండు రీచ్ లను,తవణం పల్లి మండలం ఉత్తర బ్రాహ్మణ పల్లికి సంబంధించిన ఇసుక రీచ్ ను సంబందితా శాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. పూతలపట్టు, తవణం పల్లి మండలంలో వాగులు,వంకలు ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణా జరగకూడదని తెలిపారు. ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే ప్రజా ప్రతినిధులు ప్రజలు సంబందితా శాఖల అధికారులకు సమాచారం ఇవ్వలన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట ఏఎస్పీ షబ్ ఇంచార్జి సుబ్బరాజు, భూగర్భ గనుల శాఖ డిడి. కేయల్‌యం.ప్రసాద్, జియాలజిస్ట్ పోలి రెడ్డి పొల్యూషన్ కంట్రో ల్ బోర్డు ఏ ఈ ఈ. మదన్ మోహన్, డిపిఓ లక్ష్మి, చిత్తూరు ఆర్డీఓ ఆఫీసు ఏఓ విజయభాస్కర్ మండల తహశీల్దార్, పంచాయతీ సెక్రటరీలు, విఆర్‌ఓలు, భూగర్భ గనుల శాఖ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కమిషన్‌కి సిట్ ఇచ్చిన నివేదికపై ప్రజలకు విశ్వసనీయత లేదు

### - జిల్లా టీడీపీ నాయకుల ఆరోపణ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 2024 మే 13వ తేదీన రాష్ట్రంలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా చలరేగిన హింసా ఘటనలు పై కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాటు అయినటువంటి సిట్ ఇచ్చిన నివేదిక పై ప్రజలకు విశ్వాసం లేదని రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు నగరంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిట్ కమిటీ ఏర్పాటు చేసిన 150 పేజీల నివేదిక మొత్తం డొల్ల లాగా కనిపిస్తున్నది. కేవలం రెండు రోజుల్లో తూతూ మంత్రంగా విచారణ జరిపి నివేదిక ఇచ్చిన ఎంతవరకు కరెక్ట్‌గా ఉంటుందో అర్థం కాక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రధానంగా ఎన్నికల అనంతరం చంద్రగిరి ,పల్నాడు అనంతపురం, విశాఖపట్నం లో జరిగినటువంటి హింసాత్మక ఘటనలు పైన సిట్ కేవలం రెండు రోజుల్లో ఇచ్చిన నివేదిక పోలీసులు, తీసుకున్న చర్యలు అన్నీ కూడా నమ్మశక్యంగా లేదని. దాదాపు 1,370 మంది పైన కేసులు నమోదు చేస్తే, అరెస్టు చేసింది కేవలం 124 మంది మాత్రమేనని ఇప్పటికీ 1,152 మందిని అరెస్టు చేయవలసి ఉండగా, ఎఫ్ఐఆర్ లలో నమోదు చేసిన సెక్షన్లన్నీ కూడా అత్యంత బలహీనమైనటువంటి సెక్షన్లు గానే ఉండటం ఈ యొక్క సిట్టి నివేదిక పైన ప్రజలకు గాని, తెలుగుదేశం పార్టీకి గాని నమ్మకం, విశ్వాసం లేదన్నారు. ఈ మొత్తం ఘటనలకు, హింసాత్మక ఘటనకు కేవలం చిన్న కార్యకర్తను అరెస్ట్ చేసి పోలీసు అధికార యంత్రం చేతులు దులుపుకుందని, అంతే కానీ ఘటనలకు మూల కారణమైనటువంటి ఎమ్మెల్యేలని, కనీసం పిలిచి విచారించకపోవడం దురదృష్టం. సిట్ నివేదిక పైన ప్రజలకు ఇప్పటికే నమ్మకం లేకుండా పోయింది .కావున ఈ సిట్ నివేదిక పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, నిజాలు బయట రావాలన్నా, అసలైన దోషులు పైన చర్యలు తీసుకోవాలన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కనీసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యవేక్షణలో సిట్ పని చేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్ తదితరలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు

# బిపి అగ్రహారం శ్రీశ్రీశ్రీ గంగమ్మకు సారే సమర్పణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బిపి అగ్రహారంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లికి ఆడబిడ్డ సారె సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్యేక ఆహ్వానితురాలుగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల కి పరిమితమైన సార పాలకమండలి ఏర్పాటైన తర్వాత ఏడు గంగమ్మకి కాకుండా బీపీ అగ్రహారం గంగమ్మకు, పానగల్ గంగమ్మకు, బంగారమ్మ తల్లికి, నల్ల గంగమ్మకు, శీతలాంబకు, త్రిశూలం బకు, శ్రీకాళహస్తిలో వెలసిన గ్రామ శక్తి అమ్మవార్లకు అందరికీ కూడా సార అందజేసే అనువాయితీ ని పాలకమండలి తీసుకోవడం జరిగింది. ఈ ప్రాంతంలో గంగమ్మ తల్లి ఎంత ప్రశాంతంగా ఉంటే ఆ విధంగా ఆ ప్రాంతం అంతా ఎటువంటి ఇబ్బంది లేకుండా అంటు రోగాలు లేకుండా దుష్ట శక్తులు లేకుండా వీటి అన్నింటి కూడా గ్రామ దేవతలు కాపాడుతుందని అని తెలియజేశారు. ఈ ప్రాంతమంతా సుభిక్షంగా మరియు సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. అదేవిధంగా శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామస్తులు శ్రీ శ్రీ గంగమ్మ తల్లినీ దర్శించుకుని అమ్మవారి చల్లని దీవెనలు పొందాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మి, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు చింతామణి పాండు, జూలకంటి సుబ్బారావు, పట్టణ ప్రముఖులు లక్ష్మీపతి, ఆర్కాట్ శంకర్, కేపిఆర్ శశి, సుబ్రహ్మణ్యం, కుమార్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## బోల్లి కొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కేశవ కుప్పం పంచాయతీ అటవీ ప్రాంతంలో పురాతన దేవాలయం బోల్లి కొండ గంగమ్మ ఆలయంలో మంగళవారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని చుట్టుపక్కల గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## మంచి మనిషి శాంతారాంకి ఘన నివాళి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ది స్కూల్ ఆవరణలో మునిసిపల్, దేవస్థానం మాజీ చైర్మన్ స్వర్గీయ శాంతారాం రావు జె. పవార్ అయిదవ (5) వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమార్తె డాక్టర్ అర్చన జె. పవార్ మాట్లాడుతూ మంచి మనిషి అయిన మా తండ్రికి మరణం ఉండదన్నారు. ఆయన ఎప్పటికీ మర్చిపోలేని ప్రజల మనిషి అని, మా మధ్యనే వున్నాడని అన్నారు. కరస్పాండెంట్ జనార్ధ రావు జె. పవార్ మాట్లాడుతూ రాజకీయాల్లో అజాత శత్రువుగా, అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాప్ రావు వి పవార్, జనార్ధ రావు జె. పవార్, డాక్టర్ ఆర్చన జె. పవార్ , మహేశ్వర్ రావు పడూల్కర్, హెచ్. బాబు, ది స్కూల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో తిరుపతి గంగ జాతర సందర్భంగా మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను ను జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రవి రాజు తనకి నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ల్యాబ్ ను, పరిశీలించి. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ అడల్ట్ బి సి జి వ్యాక్సిన్‌ను, 60 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరు వేసుకోవాలని, 18 నుంచి 59 సంవత్సరాల లోపు.. దీర్ఘకాలిక దయాలసిస్ వ్యాధులతో ఉన్నవారు, తప్పనిసరిగా అవగాహన కల్పించి వ్యాక్సిన్ వేసుకునే విధంగా చర్యలు చేయాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి సంతకం చేశారు ఈ కార్యక్రమంలో సిహెచ్ సి సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ ఆనందమూర్తి, వైద్యులు గోపీనాథ్ , కీర్తి ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థిని విద్యార్థులు చరిత్రపై అవగాహన కలిగి ఉండాలి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ చరిత్రపై అవగాహన కలిగి ఉండాలని ఉపాధ్యాయులు నటరాజ్ అన్నారు. కార్వేటి నగరం గ్రంధాల యంలో జరుగుతున్నటువంటి సమ్మర్ శిక్షణలో భాగంగా సాంఘిక ఉపాధ్యాయులు నటరాజన్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులనకు సోషియల్ సబ్జెక్టు బోధించారు. సోషల్ లో చరిత్ర గురించి వివిధ రాజుల చరిత్ర లు బోధించినారు. ఇందులో భాగంగా కార్వేటి నగరం మహారాజా వారి చరిత్ర కూడా పిల్లలకి తెలియపరిచినారు. కోనేరు నిర్మాణం గురించి తెలిపినారు. కోనేరులో 4 వైపుల నీరు ఒకే మెట్టు పైన ఉండునట్లు నిర్మించడం చాలా అద్భుతమైన విషయము, అదే విధంగా లక్ష్మీ మహల్ నిర్మాణం కూడా చాలా అద్భుతంగా ఉంది. అప్పటి రాజులు కలాకారులను, శిల్పులను, పోషించి ఆదరించే వారు. అప్పట్లో ఏనుగుల బావి కూడా ఉండేది ఏనుగులు ఆ బావి లోపలికి దిగి నీళ్లు తాగి తర్వాత పైకి ఎక్కి వచ్చేవని తెలిపాడు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శంకర్ బాబు మరియు రాఘవేంద్ర రాజు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చెంచులక్ష్మి కాలనీని కాపాడండి



గిరిజన సమావేశంలో మాట్లాడుతున్న యానాద సంఘం నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అనాదిగా యానాదులను అణగదొక్కుతూనే ఉన్నారు. నాగరికతకు అలవాటు పడదామంటే అడవులకే పొమ్మంటున్నారు. ఇదెక్కడి ఆటవిక న్యాయమని యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గిరిపుత్రులుగా పుట్టినందుకు తమకు అడవుల్లో కాకుండా మైదానాల్లో బతికే స్వేచ్ఛ లేదా..? అంటూ ప్రశ్నించారు. చందమామల కోటయ్య స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని యానాది సంఘం కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాజీవ్ నగర్ లో నూతనంగా ఏర్పడ్డ చెంచులక్ష్మి కాలనీలో గత కొంత కాలంగా యానాదులపై కొందరు భూ కబ్జాదారులు సాగిస్తున్న దౌర్జన్యకాండను మీడియాకు వివరించి కన్నీటి పర్యంతమయ్యారు. రాజీవ్ నగర్ సర్వే నెం.239, 240లలో సుమారు 2.20 ఎకరాల ప్రభుత్వ స్థలంలో 56 మంది యానాదులు 2014 నుంచి పునాదులు తవ్వి గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వీరికి ఇక్కడే ఆధార్, రేషన్ కార్డులు కూడా ఇచ్చారనీ.. విద్యుత్ సర్వీసులు కూడా ఉన్నాయని తెలియజేశారు. అయితే పట్టణానికి చెందిన ఓ మాజీ కౌన్సిలర్, వేడాం, కాళంగి గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు యానాదులు తవ్విన పునాదులను ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎదురుతిరిగితే దాడులు, దౌర్జన్యాలు, కుల దూషణలకు తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు అధికార, రెవెన్యూ, పోలీస్ అండ ఉందనీ.. మీకు దిక్కున్న చోట చెప్పుకోండంటూ బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల మేరకు యానాదులు ఎక్కడైనా గుడారాలు వేసుకుని స్వేచ్ఛగా జీవించే హక్కు కలదని వివరించారు. అలాంటిది ప్రభుత్వ భూమిలో పునాదులు వేసుకుంటే పట్టాలిచ్చి హక్కు కల్పించాల్సిందిబోయి వాటిని ధ్వంసం చేస్తుంటే వేడుక చూస్తున్నారంటూ అధికారులపై మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యానాదులపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి ఎమ్మెస్సార్ చెంచులక్ష్మి కాలనీని కాపాడకుంటే జూన్ 14న పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. యానాది సంఘం నాయకులు రవీంద్ర, రత్న, శ్రీనివాసులు, మునస్వామి, నాగరాజు, రాధమ్మ, లలితమ్మ, మునెమ్మ, చెల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని కుందుకూరు. అలిమిలి గ్రామాల. కనుమ రామ కొండపైన .వెలిసియున్న శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం. బుధవారం అత్యంత వైభవంగా జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు బత్తల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ అలిమిలి- కుందకూరు కనుమరాయకొండపై వెలసియున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామికళ్యాణ మహోత్సవం రేపు22-5-2024 బుధవారం, అత్యంత వైభవంగా ముత్యాల తలంబ్రాలతో, వేదమంత్రాలతో మహా వైభవముగా జరుగును. కావున భక్తులెల్లరు విచ్చేసి పై కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించి, తీర్థ ప్రసాదములు స్వీకరించి, స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులగుదురని తెలియజేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం గొల్లపల్లి గ్రామం నుంచి, వెడిచర్ల గ్రామం నుంచి కనుమ రాయ కొండపైకి బస్సులను ఏర్పాటు చేశామని, అలాగే భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణం చుట్టూ చలువ పందిళ్లు, తాగునీరు ఏర్పాటు చేశామని, అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశామని తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.అలాగే ఆలయ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గూడూరు డివిజన్ పోలీస్ అధికారి, పోలీసులను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.కొండపైన వెలసియున్న లక్ష్మి నరసింహ స్వామి ఎంతో మహిమ కలిగిన దేవుడు అని, కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం అని ప్రసిద్ధి. ఈ మహోత్సవ కార్యక్రమం కి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు వచ్చి స్వామి అమ్మ వార్లను దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకుంటారని, ఒక్కసారి ఆ స్వామి ని దర్శిస్తే ఆ దేవుని మహిమ తెలుస్తుంది అని కావున భక్తులెల్లరు స్వామి అమ్మ వార్లను దర్శించి వారి కృప కు పాత్రులు కాగలరు. పేర్కొన్నారు.

## ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి డాక్టర్ బండి శ్యామసుందరరావు చోటు

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** శ్రీకృష్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ రైల్వే డివిజన్ డి ఆర్ యు సిసి మెంబెర్ రొటేరియన్ డాక్టర్ బండి శ్యామ్ సుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) కి ఆయన చేసిన ప్రజాపాయోగా సేవ,సామాజిక మరియు కోవిడ్-19 సమయంలో విరివిగా సామాజిక,సేవ కార్యక్రమాలు చేసినందుకు గాను 'ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్' నందు 'లైఫ్ టైం అచీవ్మెంట్' అవార్డ్ పొందడం జరిగింది. ఈసందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ 2006వ సంవత్సరం నుంచి నేను ఈ సేవ కార్యక్రమాలు చేస్తున్నానని,ఈ అవార్డ్ రావడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, అదే సమయంలో నాకు మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రెసిడెంట్ నీలం, ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ నరేంద్ర గౌడ్ లకు ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. అదేవిధంగా ఆ దేవదేవుడు శ్రీకృష్ణ



పరమాత్ముడు ఆశీస్సులతో నా తల్లిదండ్రులు కీ.శే.బండి వనమ్మ, కృష్ణయ్య దీవేనలు నా సతీమణి మహేశ్వరి, కుటుంబ సభ్యులు అలాగే మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణ మంటపం సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లి విజయ వంతం చేయగలతున్నానని మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు.



## గంగమ్మకు పొంగళ్ళు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం రాచ గున్నేరి పంచాయతీ చటర్జీ నగర్ వెలసియున్న శ్రీశ్రీశ్రీ గంగమ్మ అమ్మవారి పొంగళ్ళు కార్యక్రమంలో గ్రామస్థులతో సేవా తత్పరుడు టిడిపి సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు దంపతులు అమ్మవారి కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, గ్రామస్తులు బొల్లినేని దంపతులకు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.